TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

9043514736, 9840467131






చెన్నై | సంపుటి : 03 | సంచిక : 352 | శనివారం 19 - 04 - 2025 | ఎడిటర్ : సిహెచ్ . ముకుందరావు | పేజీలు : 04 | వేల : 03 | ONLINE E- PAPER


## ఇక మిగిలినవి

# నాలుగు జిల్లాలే

**-నక్సల్ లొంగిపోవాలని అమిత్‌షా పిలుపు**



**న్యూఢిల్లీ:** అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ సాధ్యమైనంత త్వరగా లొంగిపోవాలని, జనజీవన ప్రవంతిలో కలిసిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు మరోసారి పిలుపునిచ్చారు. 2026 మార్చి 31 కల్లా నక్సల్స్ బెడద నుంచి దేశానికి విముక్తి కలిగించాలనే కృతనిశ్చయంతో కేంద్రం ఉందని స్పష్టం చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులను కోబ్రా కమెండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారని, వారి నుంచి అధునాతన ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నారని అమిత్‌షా తెలిపారు. 11 మంది మావోయిస్టులు కూడా సుక్మా జిల్లా బడేసేటీ పంచాయతీలో లొంగిపోయారని, దీంతో నక్సల్స్ బెడద నుంచి ఆ పంచాయతీకి విముక్తి లభించిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అమిత్‌షా తెలిపారు.

**నాలుగు జిల్లాలకే పరిమితం**

కాగా, దీనికి ముందు మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లో గురువారం జరిగిన సీఆర్‌పీఎఫ్ రైజింగ్ డే కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం నాలుగు జిల్లాలకే నక్సల్స్ పరిమితమయ్యారని చెప్పారు. ప్రధానమంత్రి చెప్పినట్టుగా 2026 మార్చి 31వ తేదీ కంటే ముందే దేశానికి నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పించేందుకు పట్టుదలగా ఉన్నామని తెలిపారు. ఈ దిశగా జరుపుతున్న పోరాటంలో సీఏపీఎఫ్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 400కు పైగా ఫార్వార్డ్ అపరేషన్ బేస్‌లను సీఆర్‌పీఎఫ్ ఏర్పాటు చేసిందని, దీంతో ఈ ప్రాంతాల్లో 70 శాతానికి పైగా హింసాత్మక ఘటనలు తగ్గిపోయాయని, ఇప్పుడు దీనికి ముగింపు పలకనున్నామని చెప్పారు.

# ఎప్పటికీ ఢిల్లీకి తలొగ్గే ప్రసక్తి లేదు: స్టాలిన్



చెన్నై: తమిళనాడులో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకోవడం, 2026 ఎన్నికల్లో తమ కూటమి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తిప్పికొట్టారు. ఢిల్లీ పరిపాలనకు లొంగని చరిత్ర తమిళనాడుదని అన్నారు. శుక్రవారంనాడు ఒక ప్రభుత్వ కార్యక్రమంలో స్టాలిన్ మాట్లాడుతూ, రాష్ట్ర విద్యార్థులకు 'నీట్' నుంచి మినహాయింపు ఇవ్వగలమని అమిత్‌షా హామీ ఇస్తారా? హిందీని బలవంతంగా రుద్దే ప్రసక్తి లేదని చెప్పగలరా? నియోజకవర్గాల పునర్విభజనలో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గదని హామీ ఇవ్వగలరా? అని ముఖ్యమంత్రి వరుస ప్రశ్నలు గుప్పించారు.

రాష్ట్రాల హక్కులను డిమాండ్ చేయడంలో తప్పేముందని స్టాలిన్ ప్రశ్నించారు. గత్యంతరం లేకనే తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందని, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం, గవర్నర్ ఆర్ఎన్ రవి తీరు కారణంగానే సుప్రీంకోర్టుకు వెళ్లామని, అత్యున్నత న్యాయస్థానం దానిపై చారిత్రక తీర్పునిచ్చిందని చెప్పారు. తమిళనాడు కేవలం తనకోసం కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల హక్కుల కోసం పోరాడుతోందన్నారు. డీఎంకే సత్తా ఏమిటో తమిళనాడు ప్రజలే కాకుండా యావద్దేశ ప్రజలు సైతం ఇప్పుడు గుర్తించారని చెప్పారు.

**అమిత్ షా కానీ, మరే షా కానీ...**

ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా తమిళనాడులో పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడం అమిత్‌షా వల్ల కానీ మరే ఇతర 'షా'ల వల్ల కానీ కాదని స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు. 2026లోనూ డీఎంకేనే అధికారంలోకి వస్తుందన్నారు. "తమిళనాడు ఎన్నటికీ ఢిల్లీకి తలొగ్గే ప్రసక్తి లేదు. ఇక్కడ కొద్దిమందిని బెదిరించి పొత్తు పెట్టుకోవడం ద్వారా గెలవగలమని అనుకుంటున్నారేమో? మొత్తం మీ పూర్తి బలగాలను తెచ్చుకున్నా సరే, ఎవరు గెలుస్తారో చూద్దాం" అని స్టాలిన్ సవాలు విసిరారు.

# నేడు ఇ-చెక్ థీమ్‌తో స్వచ్ఛాంధ్ర

- ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ చేపట్టండి
- సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్‌పై దృష్టి
- ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ నిర్దేశం



'స్వర్ణాంధ్ర-2047' సంకల్పంలో భాగంగా ప్రభుత్వం ప్రతినెలా స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన (శనివారం) 'ఇ-చెక్' థీమ్‌తో కార్యక్రమం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఇ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడంపై దృష్టి సారించనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు శుక్రవారం ఎక్స్‌లో స్పందించారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుందని, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు, కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక గ్రూపు సభ్యులను గుర్తించి, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ అనేది ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాల నినాదం కావాలని పేర్కొన్నారు. మరోవైపు శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతోందని, ఈ నెల 19న 'ఇ-చెక్' అనే థీమ్‌తో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

**ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా ఆర్ఆర్ఆర్ సెంటర్లు**

ఇ-చెక్ అంటే అన్ని మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాల్లోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రీయూజ్ చేయడమని మంత్రి వివరించారు. ఇందుకోసం మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో ఉన్న ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్లను ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా మార్చనున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ కేంద్రాల్లో ఇ-వ్యర్థాలు సేకరించేందుకు స్వయం సహాయక సం ఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇళ్లు, దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాల్లో ఇవ్వడం ద్వారా తగిన నగదు కూడా చెల్లిస్తారన్నారు. ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో మొత్తం 222 ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి చెప్పారు. శనివారం నుంచి జరిగే ఇ-వేస్ట్ కలెక్షన్ కోసం మున్సిపల్ కమిషనర్లు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని విజయవంతం చేయాలని సూచించారు. కాగా, మంత్రి శనివారం నెల్లూరులో స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో పాల్గొంటారు.

# కులవివక్ష అంతానికి రోహిత్ వేముల చట్టం చేయండి

**కర్ణాటక సీఎంకు రాహుల్‌గాంధీ లేఖ**



స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా భారత విద్యావ్యవస్థలో కులవివక్ష పోలేదని.. దీనికి స్వస్తి పలికేందుకు కర్ణాటకలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు ఈ నెల 16న లేఖ రాశారు. దానిని శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. కులవివక్ష కారణంగా హెచ్‌సీయూకు చెందిన దళిత విద్యార్థి రోహిత్ వేముల 2016లో ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. "ప్రతిభావంతులైన రోహిత్ వేముల, పాయల్ తడ్వీ(మహారాష్ట్ర), దర్శన్ సోలంకీ (ముంబై) (ఆత్మ)హత్యలను ఎంత మాత్రం ఆమోదించలేం. దీనికి అంతం పలకడానికి ఇదే సమయం. అంబేడ్కర్, రోహిత్ సహా కోట్ల మందిలా మరే పిల్లవాడూ ఎదుర్కోకుండా రోహిత్ వేముల చట్టం చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరుతున్నా" అని తెలిపారు.

# శాటిలైట్ టోల్‌పై నిర్ణయం తీసుకోలేదు: కేంద్రం

దేశవ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత టోల్ వ్యవస్థ అమలుకు సంబంధించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. వచ్చే మే 1 నుంచి శాటిలైట్ ఆధారిత టోల్ వ్యవస్థ అమల్లోకి రానున్నట్టు మీడియాలో కథనాలు వచ్చిన నేపథ్యంలో ఈమేరకు మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. టోల్ ప్లాజాల ద్వారా వాహనాలు సజావుగా వెళ్లేందుకు, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకుగాను ఎంపిక చేసిన టోల్ ప్లాజాల వద్ద 'ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్)-ఫాస్టాగ్ ఆధారిత బారియర్‌లెస్ టోలింగ్ వ్యవస్థ'ను అమలు చేయనున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ అడ్వాన్స్‌డ్ టోలింగ్ వ్యవస్థ.. వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించే ఏఎన్‌పీఆర్ టెక్నాలజీ, ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థను మిళితం చేస్తుందని తెలిపింది.


HOMOEOPATHIC CLINIC
Dr. Kolli Raju Consultant
MBS(H), M.D. (Hom)
(35 Years Experienced)
Dr. Parasa Radhamma
DHMS, M.B.S.(Homoeo)
Plot No. 137/33, 3rd Lane,
Kamaraj Nagar, 5th East Street,
Tiruvanmiyur, Near Bus Depot,
Chennai - 600 041.
Consultation Offline and Online also available
WhatsApp Number :
94443 46846




TELUGU NEWS TIMES
తెలుగు న్యూస్ టైమ్స్



## అక్రమ డబ్బు కేసు: జవహర్‌లాల్ నెహ్రూ లొంగిపోవడానికి గడువును ఒక నెల పొడిగించారు - సుప్రీంకోర్టు



**గిండి న్యూస్:** మక్కల్ నీది మయ్యం నాయకుడు, ఎమ్మెల్యే జవాహిరుల్లాపై అక్రమంగా రూ.1.55 కోట్లు పొందినందుకు సీబీఐ కేసు నమోదు చేసింది. 1997 నుండి 2000 మధ్య విదేశాల నుండి కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన చెన్నై ఎగ్మోర్ అదనపు క్రిమినల్ కోర్టు జవాహిరుల్లాకు 1 సంవత్సరం జైలు శిక్ష విధించి 2011లో తీర్పు వెలువరించింది. అదేవిధంగా, ఈ కేసులో జవాహిరుల్లాకు సహచరుడిగా వ్యవహరించిన హైదర్ అలీకి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించబడింది. దీని తరువాత, చెన్నై సీబీఐ ఈ తీర్పును సవాలు చేసింది. ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన అప్పీల్ కూడా 2017లో కొట్టివేయబడింది. కానీ అప్పీల్ విచారణకు జాబితా కాకపోవడంతో, చెన్నై హైకోర్టులో లొంగిపోవడానికి గడువు కూడా ముగిసింది. దీని తరువాత, జవాహిరుల్లా మరియు హైదర్ అలీ తమ లొంగిపోవడానికి కాలపరిమితిని పొడిగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టులో జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ముందు విచారణకు స్వీకరించారు. ఆ సమయంలో, అప్పీలు విచారణకు వచ్చే వరకు తమకు లొంగిపోకుండా మినహాయింపు ఇవ్వాలని పిటిషనర్లు అభ్యర్థించారు. దీనిని అంగీకరిస్తూ, ఈ విషయంలో ఎంహెచ్ జవహిరుల్లా మరియు హైదర్ అలీ లొంగిపోవడానికి ఒక నెల సమయం ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## మంత్రి పొన్ముడికి వ్యతిరేకంగా అన్నాడీఎంకే సభ్యులు నిరసన తెలిపారు.




**అన్నానగర్ న్యూస్:** కొన్ని రోజుల క్రితం జరిగిన ఓ సమావేశంలో శైవం, వైష్ణవం గురించి మంత్రి పొన్ముడి మాట్లాడటం వివాదానికి దారితీసింది. దీనిని వివిధ పార్టీలు ఖండించాయి. దీని తరువాత, బంగారు కిరీటాన్ని కలిగి ఉన్న డీఎంకే డిప్యూటీ సెక్రటరీ జనరల్ పదవిని రద్దు చేశారు. అయితే, ఆయన డిఎంకెలో ప్రాథమిక సభ్యుడు మరియు మంత్రి పదవిలో ఉన్నారు. పొన్ముడి అనుచిత వ్యాఖ్యలకు గాను ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, మంత్రి పొన్ముడి పరువు నష్టం కలిగించే ప్రసంగానికి సంబంధించిన వీడియో ఆధారాలు ఉన్నాయని, ఫిర్యాదు లేకుండానే పోలీసులు కేసు నమోదు చేసి ఉండాల్సిందని పేర్కొంటూ చెన్నై హైకోర్టు మంత్రి పొన్ముడిపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ పరిస్థితిలో, విరుదునగర్ జిల్లా సత్తూరులో అన్నాడీఎంకే సభ్యులు వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి పొన్ముడిని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసనకు ప్రయత్నించారు. నిరసనలో పాల్గొంటున్న అన్నాడీఎంకే సభ్యులను పోలీసులు అరెస్టు చేయడానికి ప్రయత్నించినప్పుడు స్వల్ప ఘర్షణ చెలరేగింది. దీంతో ఆ ప్రాంతం కొద్దిసేపు ఉద్రిక్తంగా మారింది.

## పొన్నేరి కరి కృష్ణ పెరుమాళ్ ఆలయంలో బ్రహ్మోత్సవ మహోత్సవం: గరుడోత్సవం అంగరంగ వైభవంగా



**అన్నా నగర్ న్యూస్ :** తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలోని వేల సంవత్సరాల చరిత్ర గల అరుళ్మిగు కరి కృష్ణ పెరుమాళ్ ఆలయంలో బ్రహ్మోత్సవ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శక్తివంతమైన శ్రీ సౌందర్యవల్లి తల్లితో సమేతంగా ఉన్న ఈ పవిత్ర మందిరంలో, ఏప్రిల్ 13న ధ్వజారోహణంతో పండుగ ప్రారంభమైంది. 13 రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో, ఐదవ రోజు గరుడోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గరుడవాహనంలో కరికృష్ణ స్వామి, నంది వాహనంలో అగతీశ్వరుని దర్శనంతో భక్తులు మైమరిచిపోయారు. భరద్వాజ మహర్షి ఆశ్రమం ముందు బాణసంచా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అరియారణ సమావేశంలో పొన్నేరి మరియు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కటాక్షాన్ని పొందారు. ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 19న రథోత్సవం, ఏప్రిల్ 23న తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బలరామన్ బాను ప్రసాద్, శంకర్ శ్రీధర్, ఇతర ప్రముఖ అన్నాడీఎంకే నాయకులు పాల్గొన్నారు.

## యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ లేదు: కేంద్రం

యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ విధిస్తారన్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రూ.2 వేలు పైబడిన యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ వేయాలని కేంద్రం యోచిస్తోందంటూ కొన్ని వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ వార్తలపై శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ స్పందించింది. అవన్నీ పూర్తిగా తప్పుదోవ పట్టించే, నిరాధార, తప్పుడు వార్తలని తెలిపింది. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేసింది. యూపీఐ లావాదేవీలపై ప్రస్తుతం ఎలాంటి మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) రుసుములు వసూలు చేయడం లేదని, అలాగే ఆయా లావాదేవీలపై జీఎస్టీ కూడా విధించడం లేదని వెల్లడించింది.

# ఐఎస్ఎస్‌కి భారత వ్యోమగామి

- వచ్చే నెలలో వెళ్లనున్న వాయుసేన పైలట్ శుభాన్షు శుక్లా
- యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మరో ముగ్గురితో కలిసి..
- రెండు వారాలపాటు అక్కడే
- పలు ప్రయోగాల నిర్వహణ
- రాకేశ్‌శర్మ తర్వాత ఓ భారతీయుడు రోదసిలోకి వెళ్లడం ఇదే తొలిసారి



భారత వాయుసేన పైలట్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా.. వచ్చే నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని(ఐఎస్ఎస్)కి వెళ్లనున్నారు. భారత అంతరిక్ష పరిశోధనల సంస్థ (ఇస్రో) ప్రాజెక్టులను శుక్రవారం ఇక్కడ సమీక్షించిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్.. ఈ విషయాన్ని వెల్లడించారు. శుక్లా చేయబోయే ఈ ప్రయాణాన్ని ఆయన.. అంతరిక్ష అన్వేషణల నవశకంలోకి భారత్ ధైర్యంగా వేస్తున్న అడుగులకు సంకేతంగా, అంతర్జాతీయ అంతరిక్ష భాగస్వామ్యాల విస్తరణలో ఇండియాఅధిగమిస్తున్న కీలక మైలురాయిగా అభివర్ణించారు. ఈ అంతర్జాతీయ భాగస్వామ్యాలు, గగన్‌యాన్ వంటి ప్రాజెక్టులు.. స్పేస్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలన్న భారతదేశ చిత్తశుద్ధిని ప్రతిఫలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, శుక్లా ఐఎసఎసకు వెళ్లేది ఇస్రో చేపట్టిన మిషన్‌లో భాగంగా కాదు. అమెరికాకు చెందిన ప్రైవేటు అంతరిక్ష పరిశోధనల సంస్థ 'యాక్సియం స్పేస్' చేపట్టిన 'యాక్సియం 4' మిషన్‌లో భాగంగా మరో ముగ్గురు విదేశీ వ్యోమగాములతో కలిసి ఆయన వెళ్లనున్నారు. అమెరికన్ వ్యాపారదిగ్గజం ఈలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ వ్యోమనౌక క్రూడ్రాగన్ వారిని ఐఎసఎసకు చేరవేయనుంది. ఫ్లోరిడాలోని కెనెడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా క్రూడ్రాగన్‌ను దిగువ భూ కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అమెరికన్ వ్యోమగామి, నాసాకు చెందిన పెగ్గీ వాట్సన్ కమాండర్‌గా ఉండే ఈ మిషన్‌లో.. శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు. వీరితోపాటు.. పోలండ్‌కు చెందిన స్వావోష్ ఉజ్‌నైన్‌స్కీ, హంగరీకి చెందిన టైబోర్ కాపూ వెళ్లనున్నారు. ఆయా దేశాల నుంచి రోదసిలోకి వెళ్లనున్న తొలి వ్యోమగాములు వారే కావడం విశేషం. అలాగే.. రోదసి నుంచి భారతదేశం ఎలా కనపడుతోందని అడిగితే.. 'సారే జహాఁసే అచ్ఛా' అంటూ తొలి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ జవాబిచ్చిన నాలుగు దశాబ్దాల తర్వాత.. మరో భారతీయుడు అంతరిక్షంలోకివెళ్లడం ఇదే తొలిసారి!! ఈ మిషన్‌లో భాగంగా వారు రెండువారాలపాటు ఐఎస్ఎస్‌లోనే ఉంటారు. శుక్లా ఈ రెండువారాలూ అక్కడ పలు ప్రయోగాలు చేయనున్నారు.

**శుక్లా నేపథ్యం..**

శుబాన్షు శుక్లా 1985లో యూపీలోని లఖ్‌నవూలో జన్మించారు. 2006 జూన్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ వింగ్‌లో చేరారు. ఎస్‌యు-30 ఎంకేఐ, మిగ్ 21, మిగ్ 29, జాగ్వార్, హాక్, డోర్నియర్, ఏఎన్-32 సహా పలు రకాల విమానాలను 2000 గంటలపాటు నడిపి అపార అనుభవాన్ని గడించారు. 2024 నాటికి గ్రూప్‌కెప్టెన్ స్థాయికి చేరుకున్నారు. తన కెరీర్‌లో ఎన్నో అవార్డులు, పతకాలు సాధించిన శుక్లాకు 2019లో ఇస్రో నుంచి పిలుపు వచ్చింది. దరిమిలా ఆయన మాస్కో(రష్యా)లోని యూరీ గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో వ్యోమగామి శిక్షణ పొందారు. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఆయన్ను వ్యోమగామిగా ఎంపిక చేసినట్టు ప్రధాని మోదీ 2024 ఫిబ్రవరి 27న ప్రకటించారు. 2024లోనే.. యాక్సియం 4 మిషన్‌కు ప్రధాన వ్యోమగామిగా శుక్లా ఎంపికయ్యారు. ఈ మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లడం వల్ల.. స్పేస్‌ఫ్లైట్ ఆపరేషన్స్, లాంచ్ ప్రోటోకాల్స్ వంటివాటిలో అనుభవం సంపాదించే అవకాశం ఆయనకు లభిస్తుంది. గగన్‌యాన్ మిషన్‌లో ఈ అనుభవాలు ఆయనకు ఎంతగానో ఉపకరిస్తాయి.

## భారత్ ఏఐ సర్వర్ రెడీ - 'అడిపోలి'ని చూశారా?

**-భారతదేశ స్వదేశీ ఏఐ సర్వర్ 'అడిపోలి'ని ప్రదర్శించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్**



భారతదేశ స్వదేశీ %ూ×% సర్వర్ 'అడిపోలి'ని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రదర్శించారు. %ఎఎణచీ% టెక్నాలజీస్ అభివృద్ధి చేసిన %ూ×% సర్వర్ అడిపోలిని 8 %+ూఖ%లతో అమర్చి ఉందని తెలిపారు. అధునాతన ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధస్సు రంగాల్లో భారత్ దూసుకుపోతున్నట్లు చెప్పారు. %ఎఎణచీ% టెక్నాలజీస్ ప్రయత్నాలను ప్రశంసించారు. "మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్?లో స్వదేశీ ఏఐ సర్వర్? ఒక పెద్ద ముందడుగుగా అభివర్ణించారు.

మనేసర్‌లోని %ఎఎణచీ% టెక్నాలజీస్ గ్లోబల్ ఇన్నోవేషన్ పార్క్‌లో మాట్లాడిన అశ్వినీ వైష్ణవ్?, కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టిన మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్?లో వేగవంతమైన పురోగతిని ప్రస్తావించారు. భారతీయ తయారీ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు మరింత విశ్వసనీయంగా, ప్రపంచవ్యాప్తంగా పోటీగా మారుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మేధో సంపత్తి హక్కులను రక్షించడంపై భారతదేశం దృష్టి అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు పొందుతోందని తెలిపారు.
పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతోందని, దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోందని ఆయన చెప్పారు. "కొంతకాలంగా ఎలక్ట్రానిక్స్ డిజైన్స్?లో భారత్ సామర్థ్యం బాగా పెరిగింది. ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన ఉత్పత్తులు, పవర్ ఎలక్ట్రానిక్స్, సిగ్నలింగ్, భద్రతా వ్యవస్థల రూపకల్పన, తయారీ భారత్?లో ఎక్కువగా జరుగుతోంది. ఇది ప్రధానమంత్రి 'మేక్ ఇన్ ఇండియా' క్యాంపెయిన్?లో ఒక విజయం" అని కేంద్ర మంత్రి తెలిపారు. గత దశాబ్దంలో భారతదేశ ఎలక్ట్రానిక్స్ తయారీ ఐదు రెట్లు పెరిగి రూ. 11 లక్షల కోట్లకు చేరుకుందని, ఎగుమతులు ఆరు రెట్లు పెరిగి రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగాయని వెల్లడించారు.

# రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టబోము : స్టాలిన్



**విల్లివాకం న్యూస్:** రాష్ట్ర హక్కులను కేంద్రానికి తాకట్టు పెట్టబోమని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. తిరువళ్లూరు జిల్లా, పొన్నేరిలో జరిగిన ప్రభుత్వ సంక్షేమ సహాయాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ మాట్లాడారు. తమిళనాడులో ప్రతిపక్షాలు వ్యతిరేక పార్టీలుగా వ్యవహరిస్తున్నాయి. అవకాశవాదుల ఏకైక ఉద్దేశం తమిళనాడును తాకట్టు పెట్టడమే. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు తమిళనాడు పోరాడుతోంది. నీట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తామని, హిందీని విధించబోమని హామీ ఇవ్వగలవా? తమిళనాడుకు ఏ శాఖకు, ఎంత నిధులు ఇచ్చారో కేంద్రం జాబితా ఇవ్వగలదా? ఏ బిల్లు తెచ్చినా దారి మళ్లింపు అని చెబుతున్న అమిత్ షా నా ప్రశ్నలకు సమాధానం చెప్పనివ్వండి. తమిళనాడు హక్కులు అడిగితే ఏడుస్తున్నాం అంటున్నారు ప్రధాని, ప్రధానిగా ఉన్నప్పుడు నిధులు అడగరాదా? భారతదేశంలోని ప్రజలందరికీ డీఎంకే శక్తి తెలుసు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇతరులను ప్రాకులాడేది లేదు. బిడ్డకు ఏమి ఇవ్వాలో తల్లికి తెలుసు, ఢిల్లీ నిర్ణయించకూడదు. వారు చేయగలిగినదంతా చేస్తున్నారు. ఒత్తిడి లేకుండా న్యాయంగా ఉంటేనే మనం బాగా చేయగలం. ఢిల్లీ పాలనకు తమిళనాడు ఎన్నటికీ లొంగదు. అన్నాడీఎంకేని బీజేపీ బెదిరించింది. కూటమి ఏర్పాటు చేసుకుంది.

# కొరట్టూర్ లో గుడ్ ఫ్రైడే ఆరాధన కార్యక్రమం





**విల్లివాకం న్యూస్:** కొరట్టూర్ కండిగై వీధిలోని 'వే టు ట్రూ లైఫ్ మినిస్ట్రీస్' (సత్య జీవ మార్గము మినిస్ట్రీస్) చర్చిలో సంఘ కాపరి రెవరెండ్ పొదిలి మెల్కిసెదక్ అధ్యక్షతన మంచి శుక్రవారం ఆరాధన కార్యక్రమము భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినది. మహోన్నత దేవుని అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తు ప్రభువు, సమస్త మానవాళిని వారి పాపములనుండి విమోచించి వారికి రక్షణ కలుగచేయుట కొరకై నిష్కళంకమైన తన పరిశుద్ధ రక్తము అర్పించి శిలువ మరణము పొందిన రోజును క్రైస్తవులు 'మంచి శుక్రవారము' గా ఆచరిస్తారు. ఈ ఆరాధనలో సంఘ సభ్యులైన బ్రదర్ జి.బర్నబాసు బాబు, బ్రదర్ డి.సతీష్ కుమార్, సిస్టర్ ఎ.అపర్ణ, సిస్టర్ వి.ఎల్.సింథియా, బ్రదర్ ఎస్.కొండయ్య, బ్రదర్ బి.డేవిడ్ కుమార్ మరియు రెవరెండ్ పి.మెల్కిసెదక్ యేసు ప్రభువు శిలువలో పలికిన ఏడు మాటలపై ఆత్మీయ సందేశములను అందించారు.

# మారియమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



**విల్లివాకం న్యూస్:** పున్నైనల్లూర్ మారియమ్మన్ ఆలయం తంజావూరు సమీపంలో ఉంది. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో మారియమ్మను దర్శించుకునేందుకు తమిళనాడు నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ప్రతిరోజు వస్తుంటారు. ఈ ఆలయంలో 21 ఏళ్ల తర్వాత గత ఫిబ్రవరి 10న కుంభాభిషేకం జరిగింది. ఇక్కడ మూలస్థానంలో నిలబడి అనుగ్రహిస్తున్న మారియమ్మన్ మట్టితో చేసినందున అమ్మవారికి అభిషేకం చేయడం లేదు. అలంకరణ మాత్రమే చేయబడుతుంది. ఎలా ఉండగా శుక్రవారం పున్నైనల్లూరు మారియమ్మన్ ఆలయంలో తైలకాప్పు అభిషేకం ప్రారంభమైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మూలవర్ యాగశాలను తెరతో కప్పారు. అనుజ్ఞ, విఘ్నేశ్వర పూజ, యజమాన సంకల్పం, పుణ్యాహ వానం, వేదికార్చన, అగ్నికార్యం, జపహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు.

# పవన్ కళ్యాణ్ సమగ్ర విచారణ చెయ్యండి

**-చిరుత కేసులో బాధిత కుటుంబీకులు డిమాండ్**



మదనపల్లె మండలం పొన్నూటి పాలేం అటవీ ప్రాంతంలో ఉరికి చిక్కి మృతి చెందిన ఆడ చిరుత కేసులో అమాయకులపై కేసు పెట్టి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం సరికాదని సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పొన్నూటిపాలెం గ్రామ రైతులు, మహిళలతో పాటు మహిళా రైతు నాయకురాలు శ్రావణి శుక్రవారం డిమాండ్ చేశారు. మా వాళ్లు తప్పుచేసి ఉంటే నిరూపించండి..ప్రూఫ్ ఏముంది..ఆధారాలు ఏమిటి.. రైతులంటే ఏమనుకుంటున్నారు...పవన్ కళ్యాణ్ గారు నిజాలు తెలుసుకోండి.. కాలయాపన, చేసింది పారెస్టు అధికారులు..వాళ్లే చిరుతను చంపేశారు. చిరుత సంరక్షణకు చూస్తూ ఉండడం తప్ప వాళ్ళు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. ముందుగా ఫారెస్ట అధికారులపై చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. కేసు పెట్టిన రైతు వెంకట్రమణారెడ్డి ఆరోగ్యం బాగలేదు..మరో రైతు వృద్ధుడు. ఇంకొకరు కూలీ. ఇలాంటి వారిపై కేసు పెడతారా..ఇదెక్కడి న్యాయం..పవన్ కళ్యాణ్ మావాళ్లు తప్పు చేయలేదు.. భగవద్గీతపై ప్రమాణం చేసి చెబుతున్నా.. సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయండంటూ మహిళా రైతు నాయకురాలు శ్రావణి విన్నవించారు. అంతకుముందు ఆమె ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయం వద్ద ఫారెస్ట్ అధికారుల వైఖరిని నిరసిస్తూ తీవ్ర స్థాయిలో ధర్నా నిరసన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని అనంతరం వదిలిపెట్టారు. కాగా అమాయకులపై కేసు పెట్టడంపై మదనపల్లిలో వివిధ ప్రజా సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి

## కాట్పాడిలో వసంత్ అండ్ కో 127వ బ్రాంచ్ ప్రారంభం

**వేలూరు న్యూస్:** వేలూరు జిల్లా కాట్పాడిలోని కాట్పాడిలోని చిత్తూరు మెయిన్ రోడ్ లో వసంత్ అండ్ కో 127 వ బ్రాంచ్ ని చైర్మన్ వినోద్ వసంత్ కుమార్ ప్రారంభించారు ఇందులో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టీకా రామన్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ పి పి చంద్రప్రకాష్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు వహీద్ భాషా వసంత్ అండ్ కో సిబ్బంది కొనుగోలుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాప విమోచనకే అవధులు లేని సిలువ త్యాగం




**మదనపల్లి న్యూస్ :** పావ విమోచనకై యేసుక్రీస్తు తన ప్రాణాన్ని సిలువపై అర్పించాడని జమ్మల మడుగు జహోవ రోహి చర్చి పాస్టర్ భూషణం పేర్కొన్నారు. శుక్రవారం క్రైస్తవులు, క్రీస్తు విశ్వాసులు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు ఆచరించారు. అంగళ్లు సీయోను ప్రార్ధన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన ముఖ్య అతిథిగా వాక్యోపదేశం గావిస్తూ మానవాళి రక్షణ కోసం యేసు శిలువలో మరణించాడన్నారు. ఆయన అవదులు లేని త్యాగానికి శిలువ యాగం నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రేమ, క్షమ, దయ అనే విశ్వమానవ విలువలకు చిహ్నంగా నిలుస్తోందన్నారు. గుడ్ ఫ్రైడే చీకటి, ఆవేదనకు ప్రతీక అయితే ఈస్టర్ ఆశ, కాంతి, పునరుజ్జీవానికి సంకేతమన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ క్రైస్తవ విశ్వాసానికి మూల స్థంబాలుగా నిలిచాయన్నారు. త్యాగం లేనిదే విజయం ఉండదని చీకటి తర్వాత వెలుగు ఉంటుందని తెలిపే అద్భుత ఘట్టాలన్నారు. శిలువ అంటే శ్రమకు సూచనయన్నారు. శిలువలో యేసు పలికిన ఏడు మాటలు సంస్కరణీయమన్నారు. ఆయన శిలువ త్యాగం ప్రపంచ మానవాళికి మహోదయమన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

**–మానవాళి రక్షణకే యేసు సిలువ మరణం**





**మదనపల్లె, న్యూస్:** మదనపల్లె పట్టణంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు గుడ్ ఫ్రైడే ప్రార్థనలను జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన ఆలయమైన సిఎస్ఐ జెసిఎం చర్చిలో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ సంజయ్ కొయర్ బృందం ఆలపించిన భక్తి గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం చర్చి పాస్టర్ డాక్టర్ రెవరెండ్ సునీల్ వరకుమార్ ప్రసంగిస్తూ మానవాళి పాపాలను పరిరక్షించేందుకే యేసు సిలువ మరణం చెందాడని తెలిపారు. ప్రభువును ఆరాధించిన ప్రజలే.. సిలువ వేయమని కర్కశంగా మాట్లాడారని, ఇది ప్రవచనాల నెరవేర్పులో భాగమని వివరించారు. యేసు సిలువపై పలికిన ఏడు మాటలను ప్రజలు అన్వయించుకుని సన్మార్గంలో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులు ఉపవాసం తో చర్చ్ కు రావడంతో ప్రార్థనల అనంతరం భక్తులకు జ్యూస్ మజ్జిగ, ఫ్రూట్ సలాడ్ లను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. ఈ ప్రత్యేక ఆరాధనలో గురువులమ్మ లూసి, సెక్రటరీ జేఈ భక్తవత్సలం, ట్రెజరర్ ఆనంద్ కమిటీ సభ్యులు సూరి, జుగ్ను, సుజాతదీన పాల్గొనగా జ్యూస్, మజ్జిగ పంపిణీ ఏర్పాట్లను సర్పంచ్ మధు పర్యవేక్షించారు.

## బిజేపి ప్రభుత్వాన్ని కండిస్తూ వేలూరులో కాంగ్రెస్ ధర్నా




**వేలూరు న్యూస్:** నేషనల్ హెరాల్డ్ కేసులో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులుసోనియాగాంధీ, పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపైకేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ వేలూరు అన్నా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టీకా రామన్ మాట్లాడుతూకేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కావాలనే దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ ప్రతినిధులపై కేసులునమోదు చేసి భయాందవనకు గురి చేస్తుందన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పీపీ చంద్రప్రకాష్,మైనారిటి విభాగం జిల్లా కార్యదర్శి వాహీద్ బాషా, ఎస్సీఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుచిత్తరంజన్, ఆ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ముస్లింలు నల్ల దుస్తులతో ధర్నా




**వేలూరు న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనికోరుతూ వేలూరు జిల్లాలోని అన్ని జమాద్ కూటమి అధ్వర్యంలో ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆ కూటమి అధ్యక్షులు హాజీ ఇస్మాయిల్ మాట్లాడుతూదేశ వ్యాప్తంగా ముస్లీంలు బిజేపికి వ్యతిరేకంగా ఉన్నారనే అక్కసుతోనే ఇటువంటి వ్యతిరేకచట్టాలను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ఇటీవల తీసుకొచ్చిన చట్టానికి దేశ వ్యాప్తంగాముస్లీంలు వ్యతిరేకిస్తున్నా మోదీ ప్రభుత్వం ఎటువంటి స్పందన లేక పోవడం సరికాదన్నారు.నేడు ముస్లీంలు అన్ని జమాన్లకు నల్ల దుస్తులు వేసుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ దర్నాలో డీఎంకే ప్రచార విభాగం జిల్లా కార్యదర్శితమిళన్ ప్రసన్న, తముముక రాష్ట్ర జాయింట్ కార్యదర్శి సీకే సాహుల్ హాస్, ఎసిబిఐ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఏకే కరీం, ఐయుఎన్ఎల్ జాతీయ కార్యదర్శి అబ్దులా బసిత్, వేలూరుజిల్లాలోని అన్ని జమాద్లకు చెందిన ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# చిరుత కేసులో చేయని తప్పుకు రైతులను ఇరికిస్తారా..!!







**-ఇదెక్కడి న్యాయం పవన్ కళ్యాణ్**

**-కూటమి ప్రభుత్వ తీరు ఇదేనా**

**-నిరసనగా ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళా రైతులు**

**- చిరుత మృతిపై విచారణ అధికారిగా చలపతిరావు**

**మదనపల్లి న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం, పొన్నూటిపాలెం గ్రామ సమీపంలోని పొలాల వద్ద చిక్కుకున్న చిరుత పులి మృతి కేసు అంతటా సంచలనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది గర్భంలో రెండు పిల్లలతో వున్న ఆడ చిరుత పులి అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మృతి చెందిందని అంతటా విమర్శలు వెల్లు వెతుతున్నాయి. మదనపల్లిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి ఫారెస్ట్ అధికారులు రైతులపై బలవంతంగా కేసులు పెట్టి రిమాండ్ కు తరలించాలని చేస్తున్న ప్రయత్నం పై మండిపడుతున్నారు. రైతులపై కేసు పెట్టడం ఏమిటని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ను ప్రశ్నిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం మంటూ పరిసర గ్రామాలు రైతులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ తీరు ఇదేనా అని ఎండ గడుతున్నారు. ఉరికి చిక్కి నరకయాతన అనుభవించిన చిరుతను రక్షించడంలో ఫారెస్ట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు%శీ% వెల్లువెత్తుతున్నాయి. చిరుతను కాపాడటానికి ఎలాంటి చిన్నపాటి చర్యలు కూడా తీసుకోలేదు. పైగా కాలయాపన చేశారు. ఈ ఘటనకు సంబంధించి పొన్నూటిపాలెంకు చెందిన రెడ్డెప్ప రెడ్డి, వెంకటరమణారెడ్డి, గంగాద్రిపై ఫారెస్టు అధికారులు కేసు నమోదు చేయడంతో పాటు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. దీంతో అధికారుల వైఖరిని నిరసిస్తూ మదనపల్లె ఫారెస్టు కార్యాలయం వద్ద శుక్రవారం బాధిత రైతు కుటుంబానికి చెందిన శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, రైతులు ధర్నా నిర్వహించారు. కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. ఏ ఆధారాలను బట్టి రైతులపై కేసు నమోదు చేస్తారని మహిళా రైతు శ్రావణి నిలదీశారు. తనమామను వదిలిపెట్టకపోతే పురుగుల మందు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. రైతులపై కేసు నమోదు చేయడానికి అధికారులకు మనసెలా వచ్చిందని మండిపడ్డారు. ఇలాంటి అవమానాలు తట్టుకోలేకనే రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. నిస్కారణంగా చేయని తప్పుకు రైతులను చిరుత కేసులో ఇరికిస్తే సహించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా మహిళా రైతు శ్రావణి తదితరులు అధికారుల తీరుపై మండిపడ్డారు. అధికారుల తీరుకు నిరసనగా మహిళా రైతులు చేపట్టిన ఆందోళన కలకలాన్ని రేపింది. చివరకు వీరిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిరుత కేసులో రైతులను ఇరికించడంపై డిప్యూటీ సీఎం, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి విచారణ అధికారిగా పిసిసి ఎఫ్ చలపతిరావును నియమించారు. ఆయన జిల్లా ఫారెస్ట్ అధికారులతో కలిసి చిరుత పులి చనిపోయిన ప్రాంతంలో పర్యటించారు. అక్కడి రైతులు, గ్రామస్తులతో విచారణ అధికారి మాట్లాడారు. చిరుత పులి మృతి విషయంలో తమ పాత్ర ఏమాత్రం లేదని, వలలో చిక్కుకున్న చిరుత పులి గురించి ఫారెస్ట్ అధికారులకు ఉదయం 7 గంటలకే సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయితే ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి ఆలస్యంగా రావడం, చిక్కుకున్న పులిని కాపాడే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఆకలితో అలమటించి మృతి చెందినట్లు వెల్లడించారు. సకాలంలో ఫారెస్ట్ అధికారులు స్పందించి ఆ పులికి ఆహారం అందించడం, లేకపోతే మత్తు ఇంజక్షన్ ఇచ్చి కాపాడి ఉంటే బతికి ఉండేదని విచారణ అధికారి ముందు తెలియజేశారు. ఆ తర్వాత చలపతిరావు మదనపల్లి ఫారెస్ట్ కార్యాలయంకు చేరుకొని స్థానిక ఫారెస్టు అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఫారెస్ట్ కార్యాలయం బయట వేచి ఉన్న పాత్రికేయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే విచారణ అధికారి వెళ్ళిపోయారు. దీంతో పాత్రికేయులు సైతం ఫారెస్ట్ అధికారులపై ఆగ్రహం చెందారు.

**ఎమ్మెల్యే షాజహాన్ భాషరైతులకు న్యాయం చేయాలని వినతి.**

పొన్నూటిపాలెం గ్రామం వ్యవసాయ పొలాల వద్ద మృతి చెందిన చిరుత పులి విషయంలో రైతులపై కేసులు లేకుండా న్యాయం చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషకు విన్నవించారు. ఈ మేరకు పొన్నెటి పాలెం, రామిరెడ్డిగారిపల్లి, సవరంవారిపల్లి, పిచ్చిలోల్లపల్లి, కోళ్లబైలు గ్రామాలకు చెందిన రైతులు మదనపల్లి ఫారెస్ట్ కార్యాలయంకు చేరుకున్నారు. రైతులపై పెట్టిన కేసులను ఫారెస్ట్ అధికారులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా రైతులపై అధికారులు కేసులు పెడతారు అన్న భయంతో ఊర్లు వదిలి వెళ్లిపోయారు. ఇందుకు రైతులకు న్యాయం చేయాలని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. రైతుల కేసుల విషయంలో పలు రాజకీయ పార్టీలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు ఫారెస్ట్ అధికారులపై మండి పడుతున్నారు

# త్వరలో డీఎంకే కుటుంబ పాలనకు స్వస్తి : దినకరన్



**విల్లివాకం న్యూస్:** అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టిటివి దినకరన్ ప్రచురించిన ఎక్స్ సైట్ పోస్ట్‌లో ఇలా తెలిపారు. డీఎంకే కుటుంబ పాలనకు వచ్చే ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు తీర్పు రాయడం ఖాయం. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదించిన తమిళనాడు అంతరిక్ష పరిశ్రమ విధానం-2025పై రకరకాల విమర్శలు మొదలయ్యాయి. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా అంతరిక్ష సాంకేతికత అభివృద్ధిలో ఎలాంటి పురోగతి సాధించని ప్రభుత్వం.. ముఖ్యమంత్రి కుటుంబసభ్యుడు అంతరిక్ష పరిశోధనా సంస్థను ప్రారంభించడంతో అంతరిక్ష పాలసీని విడుదల చేసిందని విమర్శలు వెలువెత్తుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారాన్ని ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యక్తికి వినియోగించడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్న తలెత్తింది. హత్యలు, దోపిడీలు, మహిళలపై నేరాలతో పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్న తమిళనాడులో శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తమ కుటుంబానికే అంతరిక్ష విధానానికి ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రికి, డీఎంకే ప్రభుత్వానికి తమిళనాడు ప్రజలు వచ్చే ఎన్నికల్లో తీర్పు రాస్తారని అన్నారు.

# ఓ.పన్నీర్‌సెల్వంకు ముగిసిన కాయకల్ప చికిత్స



**విల్లివాకం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్ సెల్వం కాయకల్ప చికిత్స ముగించుకుని ఇంటికి చేరుకున్నారు. అన్నాడీఎంకేతో పొత్తుపై బీజేపీ సభ్యులెవరూ బహిరంగంగా వ్యాఖ్యానించవద్దని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ అన్నారు. తమిళనాడులో రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం అన్నాడీఎంకే మరియు బిజెపి కూటమిగా ఏర్పడ్డాయి. చెన్నై వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి మాట్లాడారు. ఎన్నికల తర్వాత జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని అమిత్ షా అన్నారు. ఇది పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, కోయంబత్తూరులోని గణపతి ప్రాంతంలోని ప్రైవేట్ ఆయుర్వేద చికిత్సా కేంద్రాన్ని మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం గత వారం కాయకల్ప చికిత్స కోసం సందర్శించారు. దాదాపు వారం రోజుల చికిత్స అనంతరం ఆయన ఆదివారం తేని నుంచి బయలుదేరారు. పలువురు పార్టీ సభ్యులు ఆయనను స్వయంగా కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స అనంతరం బయటకు వచ్చిన ఆయనను విలేకరులు అన్నాడీఎంకే-బీజేపీ పొత్తుపై, కూటమి గెలుస్తుందా? అని ఆయనను ప్రశ్నించగా, 'ఈరోజు సెలవు.. బయలుదేరుతున్నాను, వచ్చిన వారందరికీ ధన్యవాదాలు... శుభ శుక్రవారం శుభాకాంక్షలు' అని బదులిచ్చారు. ఎన్డీయే కూటమిలో మాజీ ముఖ్యమంత్రి ఓపీఎస్, టీటీవీ దినకరన్‌లు ఉన్నారని బీజేపీ చెబుతుండడం గమనార్హం.




# సుప్రీంకోర్టును బెదిరించే విధంగా మాట్లాడటమా?

**-ఉపరాష్ట్రపతిపై తీవ్ర విమర్శలు**



**అన్నానగర్ న్యూస్:** తమిళనాడు కాంగ్రెస్ నాయకుడు సెల్వపెరుంధగై ఒక ప్రకటనలో గతంలో, గవర్నర్‌కు ఛాన్సలర్ అయ్యే హక్కు ఉండేది. ఆ హక్కును హరించి, తమిళనాడు ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా చేసిన సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి భరించలేకపోయాడు. ఆయన బిజెపికి ప్రతినిధిగా వ్యవహరించి, స్పష్టమైన విధ్వంసకాండకు పాల్పడ్డాడు. సుప్రీంకోర్టుపై చేసిన బెదిరింపు వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. జగ్దీప్ ధంకర్ ప్రసంగం తర్వాత బీజేపీ ఒక్కటైంది. మనం ప్రభుత్వ ఉనికిని అనుభూతి చెందగలం. న్యాయ నిపుణుడు డాక్టర్ పి.ఆర్. అంబేద్కర్ సమర్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో న్యాయం జరిగింది. రాష్ట్రపతితో సహా ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రకారం మాత్రమే వ్యవహరించగలరు. దీనికి ఎవరూ మినహాయింపు కాలేరు. అందువల్ల, రాజ్యాంగానికి మరియు తమిళనాడు ప్రజలందరి హక్కులకు వ్యతిరేకంగా మాట్లాడిన ఈరోజు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్‌ను నేను మాత్రమే కాదు, తమిళనాడు కూడా తీవ్రంగా ఖండిస్తుంది మరియు హెచ్చరిస్తుంది. కోర్టును బెదిరిస్తూ చేసిన తన ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని నేను అభ్యర్థిస్తున్నానని పేర్కొన్నారు.